:: "సుందరకాండ పఠనం" - ప్రారంభంలో - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: **(13.08.2020)**

**01.** పల్లవి : పలుమరు వుట్ల పండుగను !
చిలుకు చిడుక్కని చిందగను !! !! పలుమరు !!

**02.** చరణం : ఊళ్ళ వీధుల వుట్ల కృష్ణుడు !
తాళ్ళు తెగిపడ తన్నగను !
పెళ్ళు కఠిల్లు పెఠిల్లు చిఠిల్లని !
పెళ్ళున మ్రోసె పెనురవము !! !! పలుమరు !!

**03.** చరణం : బంగరు బిందెల పాలు పెరుగులు !
ముంగిట నెగయుచు మోదగను !
కంగు కళింగు కఠింగు ఖణింగని !
రంగు మీరు పెను రవములై !! !! పలుమరు !!

**04.** చరణం : నిగ్గుగ వేంకట నిలయుడుట్టి పా- !
లగ్గలిక పగుల నడువగను !
బగ్గు బగిల్లని పరమామృతములు !
గుగ్గిలి పదనుగ కురియగను !! !! పలుమరు !!

\- - -